తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
28 నవంబర్ 2025
Follow :



## మణికొండ సర్వే నెం.65 ప్రభుత్వ భూమి కాపాడాలి



- మూడేళ్ల క్రితం మార్కెట్ నిర్మాణ తీర్మానం.. పురపాలక సంఘ నిర్లక్ష్యం
- బుల్కాపూర్ నాలా కాంట్రాక్టర్ చదును చేసి లేబర్ క్యాంప్.. ధారాదత్తం కుట్ర సందేహాలు
- వీధి వ్యాపారులకు ఉపాధి, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కోల్పోయారు
- హైడ్రా, రెవెన్యూ శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలి : బీఆర్ఎస్ డిమాండ్

**రాజేంద్రనగర్, నవంబర్ 27 (జనంసాక్షి):**
మణికొండ పాలకవర్గం సర్వే నెం.65లో ఒక ఎకరాకు పైగా ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, దానిపై సమీకృత వ్యవసాయ మార్కెట్ నిర్మించాలని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బొమ్మ ఉపేందర్‌నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూడేళ్ల క్రితం ఈ భూమిపై మార్కెట్ నిర్మాణం తీర్మానించినప్పటికీ, పురపాలక సంఘం నిర్లక్ష్యం వల్ల అది అమలు కాలేదని, ఇప్పుడు ఆ భూమిని కాంట్రాక్టర్‌లు చదును చేసి లేబర్ క్యాంప్‌గా మార్చుకున్నారని ఆరోపించారు.
గురువారం మీడియాతో మాట్లాడిన ఉపేందర్‌నాథ్ రెడ్డి.. మణికొండలో వీధి వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారని, మార్కెట్ నిర్మిస్తే వారికి స్థిరమైన ఉపాధి, రోడ్లపై ట్రాఫిక్‌కు ఉపశమనం లభిస్తాయని తెలిపారు. "ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా కూడా ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరం. రెవెన్యూ శాఖలు వెంటనే చర్యలు తీసుకుని భూమిని కాపాడాలి" అని హెచ్చరించారు.
ప్రస్తుతం ఆ భూమిని బుల్కాపూర్ నాలా ఆధునీకరణ పనుల కాంట్రాక్టర్ లేబర్ క్యాంప్‌గా చదును చేసి బోర్‌వెల్‌లు కూడా కొట్టారని, ఈ విలువైన భూమిని ఎవరికైనా ధారాదత్తం చేయాలనే కుట్ర జరుగుతోందా అన్న సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మణికొండ వంటి ఐటీ హబ్‌ల సమీపంలో ఉన్న ఈ భూమి లక్షల కోట్ల రూపాయల విలువ ఉంటుందని, దాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని బీఆర్ఎస్ నుంచి డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.
హైదరాబాద్ చుట్టూ ప్రభుత్వ భూములపై ఎక్కువ డిమాండ్ ఉందని, మణికొండ, గాచిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో భూములు ఎక్కువగా ఎక్రోచ్‌లకు గురవుతున్నాయని ఉపేందర్‌నాథ్ రెడ్డి గుర్తు చేశారు. ఈ భూములను పార్కులు, ఆసుపత్రులు, వ్యవసాయ మార్కెట్లు నిర్మాణానికి ఉపయోగించాలని, ప్రస్తుత ప్రభుత్వం ఇలాంటి ఆస్తులను సమర్థవంతంగా కాపాడలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలితంలో ఇలాంటి భూములు ప్రజల సంక్షేమానికి మాత్రమే ఉపయోగించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు దాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.
స్థానికులు కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలపుతూ, మణికొండలో వ్యాపారులు రోడ్లపైనే ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్‌లు, పర్యావరణ సమస్యలు పెరిగాయని తెలిపారు. హైడ్రా, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి భూమిని క్లియర్ చేసి మార్కెట్ నిర్మాణానికి అడుగు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ఈ అంశాన్ని అసెంబ్లీలో కూడా లేవనెత్తనుందని ఉపేందర్‌నాథ్ రెడ్డి ప్రకటించారు.

## నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నా అధికారులు

**కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, నవంబర్ 27 (జనం సాక్షి) :** హయత్‌నగర్ డివిజన్ లోని పద్మావతి కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు ఆలస్యమవడానికి కారణం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమని వారు అన్నారు. ప్రజలు రోజు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సమస్యలను సీరియస్‌గా తీసుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని పనులను వేగవంతం పెంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, పద్మావతి కాలనీ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, చంద్ర శేఖర్, సురేష్ రెడ్డి, అంజి రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీల ఎన్నిక

**ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్య క్షుల నియామకం ఉంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు. ఏఐసిసి, పీసీసీ ఆదేశాల మేరకు గత వారం రోజులుగా తమిళనాడులోని విల్లుపురం, నార్త్, సెంట్రల్ జిల్లాలోని గింజీ అసెంబ్లీ నియోజకవర్గంలోని గింజీ, బ్లాక్ ఏ, మలయనుర్ బ్లాక్ బీలో సమావేశాలు నిర్వహించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించారు. డిసెంబర్ 1 వరకు అభిప్రాయాలు సేకరించి హైకమాండ్ కు పంపిస్తామని తెలిపారు.

### నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి
## ఎమ్మెల్యే మల్‌రెడ్డితోనే సాధ్యం

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27(జనం సాక్షి) :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యమవుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదిభట్ల మున్సిపాలిటీ 3వ వార్డు చింతపల్లిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, కొండ్రు రాములు, జోగు బాలయ్య, జోగు నర్సింహా, జోగు యాదయ్య, ఉడుతల రవి గౌడ్, జోగు జంగయ్య, జోగు మహేందర్, జోగు జంగయ్య,జోగు భాస్కర్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మునిసిపల్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

**నిజాంపేట్ నవంబర్ 27( జనం సాక్షి) :**
కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండి మైసమ్మ పరిధిలో గల బంగారు మైసమ్మ దేవాలయం ప్రాంగణం లో గురువారం దుండిగల్ మునిసిపల్ కార్మికుల ఆత్మీయ. సమ్మేళ నం సిఐటియు మండల కన్వీనర్ బుడిగే లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు కీలుకాని లక్ష్మణ్, సిఐటియు సీనియర్ నాయకులు సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా మున్సిపల్ అధ్యక్షులు ఆర్ సత్యం లో హాజరై ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగా ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికులపై అనేక ఒత్తిడీలు తీసుకువచ్చే విధంగా కొత్త కొత్త విధానాలతో ఇసుక వస్తున్నాయని, ప్రభుత్వాలు ఏవైనా మారిన క్రమంలో కార్మికులకు మేలు చేసే విధంగా వాగ్దానాలు తెలపడం ఆ తరువాత వాటిని విస్మరించడంతోపాటు ఏకంగా 60 సంవత్సర ముల కార్మికులను తొలగించే విధంగా ఆన్లైన్ విధానం అంటూ ఓవైపు చెపుతూనే మరోవైపు వారి వారసులను నియమించు కోకుండా తొలగించే విధానాన్ని చేసే ప్రయత్నం చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ప్రభుత్వ విధానాలను పోరాటం చేసి వారసులకు ఉద్యోగం కల్పించే విధంగా పోరాడుతుందని తెలిపారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో కనీస వేతనాలపై అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ 26,000 కనీస వేతనం అమలు కావడం లేదని ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎటువంటి పోరాటాలు ఉద్యమాలు చేయనప్పటికీ అక్కడ 21,000 రూపాయలు వేతనం ఇస్తున్నారని, కాంగ్రెస్ హయాంలో ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల హక్కులపై అమలయ్యే వరకు సిఐటియు యూనియన్ పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. కార్మికులందరూ కలిసికట్టుగా ఎటు వంటి కులమత భేదాలు ఎవ్వరికి ఉండకుండా ఐక్యతతో ఉండడం కోసమే ఇటువంటి కార్మిక ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించుకొనడం ద్వారా మరింత ఐక్యతకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు నరసింహ. మున్సిపల్ కార్యదర్శి సురేందర్. సహాయక కార్యదర్శి ఎల్లయ్య, దుండిగల్ మున్సిపల్ నాయకులు పెంటేష్. కమిటీ సభ్యులు మధు .క్రాంతి. సిఐటియు నాయకులు అనిల్. మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రూపకర్తకు ఘననివాళి



హైదరాబాద్ (జనంసాక్షి) : భారత రాజ్యాంగాన్నీ ఆమోదించిన రోజు సందర్భంగా డాక్టర్. బిఆర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. దేశ ప్రజలందరికి ఉన్న ఒకే ఒక గ్రంధం భారత రాజ్యాంగం, ఆ భారత రాజ్యాంగాని గౌరవించడం, తూచ తప్పకుండా పాటించడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రధమ శాసన సభాపతి ఎస్.మధుసూదన చారి, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని తదితరులు పాల్గొన్నారు.

## ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదుపై గూగుల్ మీట్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 9వ, 10వ తరగతుల షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు పురోగతిపై గురువారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌సీ అభివృద్ధి అధికారి జి వినోద్ కుమార్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి, జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. అర్హులైన విద్యార్థులందరి నమోదు నిర్బంధంగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సూచించగా, శాఖాధికారులు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## డిప్యూటీ జిల్లా వైద్యాధికారిగా లావణ్య రెడ్డి బాధ్యతల స్వీకరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన డా. సి.హెచ్ లావణ్య రెడ్డి, పీహెచ్‌సీ శ్రీరంగవరంలో సిఏఎస్/మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమెకు డిప్యూటీ సివిల్ సర్జన్ హోదాకు పదోన్నతి లభించడంతో మల్కాజిగిరి విభాగానికి డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిగా నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆమె నూతన హోదాలో బాధ్యతలు స్వీకరించగా కార్యాలయ సిబ్బంది ఆప్యాయంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని డా. లావణ్య రెడ్డి పేర్కొంటూ జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.సి.ఉమా గౌరీ సూచనలతో ప్రజా ఆరోగ్య వ్యవస్థను మరింత మెరుగుపరుస్తానని నిశ్చయించారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవంబర్ 27 (జనంసాక్షి):** అల్వాల్ వెంకటాపురం డివిజన్‌లో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆర్టీసీ కాలనీలో రూ.18 లక్షలతో, శివానగర్‌లో రూ.32 లక్షలతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఇవి తోడ్పడనున్నాయని పేర్కొన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శోభన్, శరణ్‌గిరి, సురేష్, సయ్యద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పాలసీ ప్రజలందరు చేయించుకోవాలి

### ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ హర్ష

**యాలాల్, నవంబర్ 27 (జనంసాక్షి) :** యాలాల్ మండలం వికారాబాద్ జిల్లాలోని తిమ్మాయిపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని బండమీదిపల్లి గ్రామంలో గురువారము తిమ్మాయిపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ వారు ప్రమాద బీమా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రమాద బీమా పాలసీ గురించి వివరించి వారిచే ప్రమాద బీమా పాలసీలు చేయించారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా చేయు వివిధ పాలసీల గురించి ప్రజలకు సవివరంగా వివరించి అందరూ కూడా చేయించుకునే విధంగా ప్రజలు ఒకరికొకరు ప్రోత్సహించుకుంటేనే ప్రభుత్వము తపాలా శాఖ ద్వారా అందించే పాలసీలు ప్రజలకు అందించగలిగినవారము అవుతాము అని మరియు ప్రతి ఒక్కరు కూడా ఈ పాలసీ తీసుకొని ప్రమాదము జరిగిన సమయంలో పాలసీ ద్వారా వచ్చే ప్రమాద బీమాను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ హర్ష తెలియజేశారు. ప్రజలు



పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రమాద బీమా పాలసీని వినియోగించుకుంటే ప్రమాదం జరిగినప్పుడు ఆ పాలసిని సద్వినియోగం చేసుకున్న వారు అవుతారని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసర్ కె శశాంక అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

### టైప్ 1 డయాబెటీస్ ఉన్న చిన్నారులు, వారి కుటుంబాల కోసం

# ఆంకురా హాస్పిటల్ నిర్వహించిన ప్రేరణాత్మక సమావేశం



**హైదరాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి) :** టైప్ 1 డయాబెటీస్ (టి1డి)తో జీవిస్తున్న చిన్నారులు, వారి కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఆంకురా హాస్పిటల్ గచ్చిబౌలి బ్రాంచ్‌లో ఒక ప్రత్యేక కమ్యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కుటుంబాలు హాజరైన ఈ హాఫ్-డే కార్యక్రమానికి ఆసుపత్రి బాల్య ఎండోక్రైనాలజిస్ట్‌లు, డయాబెటీస్ ఎడ్యుకేటర్లు, నర్సులు నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమం కుటుంబాలకు ప్రాయోగిక జ్ఞానం,భావోద్వేగ సహాయాన్ని అందించి, టి1డిను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు శక్తినివ్వడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్సులిన్ వినియోగ పద్ధతుల ప్రదర్శనలు, ప్రత్యేక పంథులు, టెక్నాలజీ కార్నర్, తల్లిదండ్రుల కోసం చిన్న గుంపుల కౌన్సెలింగ్ వంటి సెషన్లు నిర్వహించబడ్డాయి. పిల్లలు రోజువారీ అలవాట్లు, తక్కువ రక్త చక్కెరను గుర్తించడం, సురక్షిత శారీరక ఆటలలో పాల్గొనడం వంటి అంశాలపై వయస్సుకు అనుగుణంగా రూపొందించిన కార్యకలాపాలలో పాల్గొన్నారు. కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ మౌనికా రెడ్డి తెలిపిన ప్రకారం, ఐడీఎఫ్ డయాబెటీస్ అట్లాస్ 2025 ప్రకారం, భారతదేశం ప్రపంచంలో రెండవ అత్యధిక సంఖ్యలో టి1డి రోగులను కలిగి ఉంది. మొత్తం 9.4 లక్షల మంది, ఇందులో 3 లక్షలకు పైగా పిల్లలు మరియు కిశోరులు ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, కన్సల్టెంట్ పీడియాట్రిషన్, పీడియాట్రిక్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కవిత సాకమురి తెలిపారు. కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు ఒంటరితనాన్ని తగ్గించడం, డయాబెటీస్‌ను స్వయంగా నిర్వహించే నైపుణ్యాలను మెరుగుపరచడం, టి1డి ఉన్న పిల్లలు పాఠశాలలో మరియు కమ్యూనిటీ క్రియాకలాపాలలో సురక్షితంగా పాల్గొనేందుకు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు.

# ‘కరికులం’లో మార్పులు అవసరం

### నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఈటీఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (నాక్) ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే
### కృత్రిమ మేధ ఆధారిత విద్యా మార్పులపై ఫిక్కీ సదస్సు

**హైదరాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి) :** ‘కరికులం’లో కాలానుగుణంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఈటీఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (నాక్) ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే తెలిపారు. భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ది పార్క్‌లో ‘ఫ్యూచర్ ఫార్వర్డ్: కృత్రిమ మేధ ఆధారిత ప్రపంచానికి విద్యను పునర్నిర్మించడం’ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరికులం చాలా కాలంగా మార్పులు లేకుండా ఉండిపోయిందన్నారు. ఇప్పుడు సంస్కరణలలో వేగం పెరుగుతోందన్నారు. పాత పద్ధతుల్లో విద్య ఉద్యోగావకాశాలు లేని గ్రాడ్యుయేట్లను తయారు చేస్తోందన్నారు. కరికులం సవరణలో కృత్రిమ మేధ సూచనలు ఇవ్వగలదన్నారు. కానీ తుది నిర్ణయం మనుషులదే కావాలన్నారు. ఎందుకంటే, కృత్రిమ మేధ గత డేటా ఆధారంగా పని చేస్తోందన్నారు. భవిష్యత్తు అధ్యాపకులకు క్రిటికల్ థింకింగ్, విశ్లేషణాత్మక సామర్థ్యాలు అత్యవసరం అన్నారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే, గత రెండు దశాబ్దాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కాలంలో టెక్నాలజీ మన జీవన విధానాన్ని మార్చేసిందన్నారు ‘కోవిడైజేషన్’ సమయంలో భారతదేశం అసాధారణమైన ప్రతిఘటనను, అనుకూలన సామర్థ్యాన్ని ప్రదర్శించిందని తెలిపారు. అన్‌లెర్నింగ్, రీ-లెర్నింగ్, రీ-స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ వంటి అంశాలు అత్యవసరంగా మారాయన్నారు. విద్యార్థులు అనేక విషయాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. డిజిటల్ యాక్సెస్ దేశంలోని అత్యంత దూర ప్రాంతాలకు కూడా చేరాలన్నారు. ఎటువంటి మార్పులు జరిగినా విద్యా నాణ్యతలో రాజీ పడకూడదన్నారు. దీని కోసం అధ్యాపకులు నిరంతరం తమను తాము అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎందుకంటే, ప్రస్తుతం విద్యార్థులకు సమాచారం వెంటనే అందుబాటులో ఉంటుందన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుందన్నారు. గత శిక్షణా సంస్థల స్థానంలో 116 విశ్వవిద్యాలయాల్లో మాలవీయ మిషన్ టీచర్




ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు కూడా మరింత బలోపేతం అవుతున్నాయన్నారు. ఐఐటీ రోపర్, గాంధీనగర్, మద్రాస్ నేతృత్వంలో కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తూ ‘గురు సేతు’ ద్వారా ఆకర్షణీయమైన శిక్షణా కంటెంట్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కృత్రిమ మేధ మాత్రమే కాకుండా, ఏఆర్, వీఆర్, మెటావర్స్, ఏవీజీసీ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమిఫికేషమ్, కామిక్స్) వంటి సాంకేతిక రంగాలు విద్యార్థులను మరింతగా మార్చగలవన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు వైద్య రంగంలోని అంశాలను అర్థం చేసుకోవడం, వైద్య విద్యార్థులు ఇంజనీరింగ్ భావనలు నేర్చుకోవడం వంటి విషయాలు లాటరల్ థింకింగ్‌ను ప్రోత్సహిస్తాయని తెలిపారు. మూడు వారాల యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ ఇండక్షన్ ప్రోగ్రామ్ విద్యార్థుల ప్రారంభ దశల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని వివరించారు. ఇది సమన్వయం, సహకారం, శాంతియుత వాతావరణాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

## టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో అరోరా సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్‌లో
# ఉచిత కంప్యూటర్ కోర్సుల స్కాలర్‌షిప్ పరీక్ష

**బోడుప్పల్- జనంసాక్షి :**
అరోరా సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్‌లో, టెక్స్ అకాడమీ సహకారంతో, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులు అందించే అవకాశాలను సృష్టించేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్‌షిప్ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పరీక్షలో విజయవంతమైన విద్యార్థుల్ని ఎంపిక చేసి, వారికి మరింత నైపుణ్యాలు అందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఇందులో ముఖ్యంగా సౌమిత్, సాయి కిరణ్, తిరుపతి, నితిన్, డి. శశివర్ధన్ వంటి ప్రతిభావంతులైన విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీకాంత్ జట్ల విద్యార్థులందరికీ ఈ అవకాసం జీవిత లక్ష్యాలను సాకారం చేసే దిశగా ఉపయోగించుకోవాలని అభ్యర్థించారు. టెక్స్ అకాడమీ నిర్వహించిన ఈ ఉచిత పరీక్షకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ ఎం. శ్రీధర్ , ఇలాంటి ఉచిత స్కాలర్‌షిప్ పరీక్షలు, ఇంటెన్సివ్ కోర్సులు, ప్లేస్మెంట్ డ్రైవ్‌లు విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో కీలక పాత్ర




పోషిస్తాయని చెప్పుకున్నారు.ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.డి. సోయిల్, విద్యార్థులు నిరంతరం కృషి చేస్తూ చదువుతో పాటు ఇతర ప్రావీణ్యాలు పరిశీలిస్తే అనేక విజయాలు సాధించగలవని, భవిష్యత్తులో కంప్యూటర్ సైన్స్ రంగంలో ప్రతిష్టాత్మక స్థానం అందుకోవాలని కోరుకున్నారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్, ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష లో విజయం సాధించిన విద్యార్థులకు కోర్సులు పూర్తయిన తర్వాత ఉద్యోగాల విషయమై టెక్స్ అకాడమీ గ్రూప్ సహాయం అందిస్తుందని తెలిపారు.

## సర్పంచిగా నామినేషన్ వేసా..

- మద్యం డబ్బు బిర్యానీలు అడగొద్దు
- గ్రామానికి సేవకునిగా నేనుంటా
- నన్ను ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం : ఆకాష్ నాయక్.



**జిల్లేడు చౌదరి గూడ (జనం సాక్షి) :** స్థానిక ఎన్నికల్లో యువకులు ఉత్సాహం చూపిస్తున్నారు గ్రామానికి సేవకునిగా నేనుంటా కానీ డబ్బు బీరు బిర్యానిలు అడగొద్దని ఓ యువకుడు సంచలమైన శపథం చేశాడు. జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి చింతకుంట తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆకాష్ అనే యువకుడు నూతన ఉతేజని యువకులో తీసుకొస్తున్నాడు. గ్రామంలో సర్పంచ్ గా నామినేషన్ వేసి గ్రామానికి నేను సేవకునిగా ఉంటా నన్ను ఆదరించి గెలిపిస్తే మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఇందుకు నన్ను వాడండి కానీ బీరు, బిర్యాని, డబ్బులు అడగొదనీ వేడుకున్నాడు.గ్రామం అంత తన వైపే చూస్తున్నారు. అభివృద్ధి కోసం నిజాయితీతో పని చేయడం నా ధ్యేయం అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజీలేని పోరాటం చేస్తాను. చెడు వ్యసనాలకు బానిసలు చేసే రాజకీయాలు నాకు దూరం. అభివృద్ధి చేసేదే నాయకుడు, ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు. అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు.ఆకాష్ నాయక్ తన ప్రచారంలో యువత, మహిళలు, రైతులతో భేటీ అవుతూ గ్రామ స్థాయి సమస్యలను తెలుసుకుంటూ నడుస్తున్నారు.ప్రజలకు చేరువ అవుతూ అభివృద్ధి పట్ల తన దృక్పథాన్ని తెలియజేస్తున్నారు.అలాగే ప్రజలను విజ్ఞప్తి చేస్తూ...మీ ఓటును అమ్ముకోవద్దు. ఓటు అంటే బాధ్యత. మీ ఓటును అమ్మితే భవిష్యత్తు అంధకారంలోకి నెట్టినట్టే. సమాజం పట్ల అవగాహన, అభ్యుదయ భావాలు ఉన్న నాయకులను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో
# యౌవన దశ ఆరోగ్యం,పోషణ పై అవగాహన

**శామీర్ పేట్ (జనం సాక్షి):**
శామీర్ పేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రోజు ఆర్ వి ఎం యువ సెంటర్ ఆధ్వర్యంలో యవ్వన దశలో ఎదురయ్యే శారీరక, మానసిక మార్పులపై ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో అవ్వగాహన సదస్సు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీలోఫర్ డాక్టర్ రమేష్ బాబు దంపురి పాల్గొని మాట్లాడారు.యౌవన దశలో ఎదురయ్యే శారీరక%-%మానసిక మార్పులు, అనుసరించవలసిన పరి శుభ్రత, రుగ్మతల నివారణ చర్యలు, పోషకాహారం, సమతుల ఆహారం, అనీమియా నియంత్రణ వంటి కీలక అంశాలను విద్యార్థులకు వివరిస్తూ విలువైన సూచనలు అందించారు.అనంతరం హెల్త్ సూపర్వైజర్ డా. డి. భాగ్యలక్ష్మి విద్యార్థులకు ఆరోగ్య సంబంధిత ఉపయోగకరమైన మార్గ దర్శకాలు అందించారు.ఈ కార్యక్రమం విద్యార్థు లకు యౌవన దశలో



పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, సమతుల ఆహారం ప్రాముఖ్యత, మానసిక-శారీరక శ్రేయస్సు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమం ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మేఘ స్రవంతి,వైస్ ప్రిన్సిపాల్ చేతన,అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎఓ రాంమోహన్‌కు ఘన సన్మానం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ అకౌంట్స్ అధికారి రాంమోహన్ కీసర ఆర్డిఓ కార్యాల యానికి డిప్యూటేషన్ పై వెళ్తుండటంతో ఆయనకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గెజిటెడ్ అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం అధ్యక్షు డు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అధికారులు ఎఓ రాంమోహన్ సేవాభావం, పనితనం, సహకారం, బాధ్యతాయుత వైఖరి, సహోద్యోగులతో సమన్వయం వంటి అంశాలను కొనియాడుతూ అతనికి పుష్పగుచ్ఛాలు, శాలువాలు అర్పించి ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, సిపిఓ శేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, డిఈఓ విజయకుమారి, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీలక్ష్మి, డిసిఓ వెంకట్ రెడ్డి, ఎల్డిఎం శివప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 7,వార్డు స్థానాలకు ఒక నామినేషన్ దాఖలు

### ఎన్నికల అధికారి,ఎంపిడివో వెంకన్ గౌడ్

**బొంరాస్ పేట, (జనం సాక్షి):** మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి మొదటి రోజు గురువారం మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 9 క్లస్టర్లలో సర్పంచ్ స్థానాలకు ఏడు నామినేషన్లు,వార్డు స్థానాలకు ఒక నామినేషన్ రావడం జరిగిందని మండల ఎన్నికల అధికారి, ఎంపీడీ వో వెంకన్ గౌడ్ తెలిపారు.ఈనెల 29 వరకు నామినేషన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు.నామినేషన్‌కు కావలసిన పత్రాల కోసం మీసేవ కేంద్రాలకు పోటీలో నిలిచి ఉండే అభ్యర్థులు బారులు తీరారు.

## బోడుప్పల్‌లో సేడా డెంటల్ కేర్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్-జనంసాక్షి :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, బాబాయి హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన సేడా డెంటల్ కేర్ కొత్త దంత చికిత్స కేంద్రం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



తొటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో నాణ్యమైన దంత చికిత్స అందుబాటులో ఉండటం ఎంతో అవసరం అని, ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన క్లినిక్ బోడుప్పల్ ప్రజలకు ఎంతో ఉపయుక్తం అవుతుందని అభిప్రాయపడ్డారు. యువ వైద్యులు సమాజ సేవలో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ , సీనియర్ నాయకులు రాపోలు రాములు , మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఇఆర్‌ఓలకు పీఎస్-వైస్ డేటాను ఎక్సెల్‌గా మార్చే ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఇఆర్‌ఓలు సిఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఉన్న పీఎస్ వైస్ డేటాను పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసి ఎక్సెల్ ఫార్మాట్‌కు మార్చాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు, గురువారం కలెక్టరేట్ విసి హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఈ సూచనలు జారీ చేశారు, సిఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో హౌస్ నంబర్ పేరు ఎపిక్ నంబర్ ద్వారా సెర్చ్ చేసుకునే సదుపాయం ప్రారంభమైందని అధికారులు ఇఆర్‌ఓలకు వివరించారు, 2002 మ్యాపింగ్ డేటాను శాతం వందకు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు, దీనికై అవసరమైన అదనపు సిబ్బంది కంప్యూటర్లు కల్పించుకోవాలని సూచించారు, సమావేశంలో డిఆర్‌ఓ ఉపేందర్ రెడ్డి హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్ ఇఆర్‌ఓలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచేది మాటలతో కాదు

- సమస్యలను పరిష్కరించి చూపించాలి : కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 27 (జనం సాక్షి)**
ప్రజల గుండెల్లో నిలిచేది మాటలతో కాదు, సమస్యలను పరిష్కరించి చూపించాలని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతం లోని వివిధ కాలనీ లలో ఉన్న సమస్యలను మార్నింగ్ వాక్ లో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించారు. వినాయక్ నగర్ కాలనీ రోడ్డు నెం 29,30,31 లో కొనసాగుతున్న సి.సి రోడ్డు నిర్మాణం వెడల్పు సమస్య, ప్రగతి నగర్ కాలనీ ఫేస్ 2 లో మిగిలి ఉన్న సీ.సీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ లైన్లు, వినాయక్ నగర్ కాలనీలో రోడ్ నెం - 9, చర్చి వెనకాల రోడ్డు సమస్య, హయత్ నగర్ దోబీ ఘాట్ వద్ద ఉన్న సమస్యలను స్వయంగా వెళ్లి రజక సోదరులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక్ నగర్ కాలనీ రోడ్ నెం - 29, 30, 31 లో 10,15 సంవత్సరాల నుండి చిన్న వర్షం వస్తే ముంపుకు గురవుతున్నాయని, రోడ్ల సమస్యను ఇచ్చిన హామీ ప్రకారంగా పరిష్కరించామని వారు అన్నారు. అదేవిధంగా రోడ్డుకు అనుగుణంగా రాంపులను, ట్రీ గార్డ్ గోడలను కట్ చేసి రోడ్డు నిర్మాణానికి సహకరించిన కాలనీ వాసులకు వారు అభినందనలు తెలిపారు. డివిజన్ లోని ప్రతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వీళ్ళలను ఆదర్శంగా తీసుకోవాలని వారు గుర్తు చేశారు. వెంకటేశ్వర స్కూల్ పక్కన ఉన్న రోడ్డు వెడల్పు సమస్య కాంట్రాక్టర్



తో మాట్లాడి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వినాయక్ నగర్ కాలనీ రోడ్డు నెం 9, చర్చి వెనుక బాతుకుల శ్రీనివాస్ గౌడ్ ఇంటి నుండి ఆర్టీసీ కాలనీకి వెళ్ళే రోడ్లు పాడయ్యాయి తొందరలోనే నూతన సిసి రోడ్లు నిర్మిస్తానని వారు తెలియజేశారు. హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక ఉన్న దోబీ ఘాట్ వద్ద రజక సంఘ సోదరులకు తాగునీటి లైను, భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ కొరకు నా వంతు సహాయంగా కృషి చేస్తానని మీ సమస్య పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. దోబీ ఘాట్ వద్ద కావాల్సిన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో రజక సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు కార్పొరేటర్ కు తెలిపారు. ప్రగతి నగర్ కాలనీలో కాలనీవాసులు తెలియజేసిన సమస్యల ప్రకారంగా ఇంకా మిగిలి ఉన్న కనీసం మౌలిక సదుపాయాలు తొందర్లోనే పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు వెంకటేష్, శ్రీనివాసు, నక్క భాస్కర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, రాజు యాదవ్, సత్తిపండు, బిక్షపతి, భాస్కర్, శివ కుమార్, అనిల్, కృష్ణమూర్తి, మురళి మహేష్, సోనోజ్, స్వామి, దాసు, కాలనీవాసులు, పాల్గొన్నారు.